# మా కెమేరా కహానీ

ఇంట్లో ఫోటో[గ్రాఫరుంటే ఇంటికి దోషం అని నా సిద్ధాంతం. ఫోటోలు తీయించుకోవాలనే కోరిక కలిగినపుడు ఇంట్లో ఫోటో[గ్రఫీ గురించి తెలిసినవారు వుండటం ఎప్పుడూ [శ్రేయస్కరంకాదు. మీ ఇంట్లో ఒక చిన్న కెమేరా పెట్టి వుంటే ఇక మీ జన్మలో మీరు మంచి ఫోటో తీయించుకోలేరు.

మాటవరసకి మీ చూరుకింద ఒక బడ్డింగు రైటరు కాని, రైటరీ మణికాని వున్నారనుకోండి. ఆ రైటరు రాసిందంతా మీరు ఓపిగ్గా వినవలసిందేకదా! ఆ రైటరు రాసినవీ తిరిగొచ్చినవీ కలిపి వినేసరికి నిజమైన సాహిత్యం మీద మీకు విరక్తి కలుగుతుందా, కలగదా? ఒకవేళ మీ మనసు దిగజారిపోతే మీ ఇంటిపక్క రచయితకి జైకొట్టే స్థాయికి మీరు పతన మవుతారు. ఫోటో[గ్రఫీకాదు, రచనలే కాదు, ఏ కళైనా అంతే! కేరమ్సు ఆట బాగా రానివాళ్ళతో ఆడితే ఆట వారి స్థాయికి దిగిపోతుంది. చదరంగం అంతే – దీన్ని శాచ్యురేషన్ పాయింటు అని అంటారు కామోసు.

మీవారో హ్యాండ్ కెమేరా కొన్నారనుకోండి (పాపం శమించుగాక) ఆ కెమేరా నోటికి మీరు ఎరకావలసిందే – మిమ్మల్నెవరూ రక్షించలేరు. పోతే మీ చుట్టాల్లో ఒక ఫోటో[గ్రాఫరుంటే మీకు మరింత [ప్రమాదం. అతను సరిగ్గా తీయడు. మనం మరోచోటుకి వెళ్ళి తీయించుకొనటానికి వీలుండదు.

"వాడా వాడిబతుకు నన్నడగండి చెప్తాను" అని (కుటుంబరావుగారి కథలోలాగ) మీ కుటుంబ ఛాయా చి[త్రకారుడు ఒక చింకి లెక్చరు దంచుతాడు. ఈ వూళ్ళో గొప్ప ఫోటో[గ్రాఫరు వెనక నా దగ్గర ప్లేటు కడిగేవాడంటాడు. వాడి మొహం వాడికేం రాదు అనో, ఫోటోలు తీయించుకోడాని కొచ్చిన పల్లెటూరి ఆడాళ్ళను చాటుకు తీసికెళ్ళి ముద్దెట్టు కుంటాడనో ఏదో ఒక బ్లాక్‌మెయిల్ [ప్రారంభిస్తాడు. అదంతా మీరు వినక తప్పదు.

అసలు ఫోటోలు యెప్పుడు తీయించుకోవాలి. యెందుకు తీయించుకోవాలి అనే విషయంపై చాలా గొడవ వుంది. లోకం సంతోషించక పోయినా మనం పుట్టినందుకు మనమే ఆనందిస్తాము. గనుక పుట్టినరోజుకి ఫోటో తీయించుక కోవటం ఒక ఆచారం. స్కూళ్ళలో విడిపోయే ముందు మళ్ళీ కలుసుకోడానికి వీలుండదు గనుక అందరూ కలిసి ఒక ఫోటోలో తగలడితే మంచిదని తీయించుకునే [గ్రూపు ఫోటోలు సాంవత్సరీకాల్లాటివి.

కొత్త చీర కొనుక్కున్నప్పుడల్లా ఫోటో తీయించుకోవాలని వుబలాటపడేది మా పిన్ని. ఫోటో ఖరీదు, చీర ఖరీదు కలిసి తడిసి మోపుడై పోతుందని గోలపెట్టేవాడు మా బాబాయి. పండగలకి అప్పుడప్పుడు ఫోటోలు తీయించుకోవాలని వుబలాట పడటం కద్దు, పెళ్ళి ఫోటోలని తీస్తారు, అందులో పురోహితుడి ముందు పెళ్లికొడుకెప్పుడూ బిక్కుబిక్కుమంటూ వుంటాడు. హ్యాండు

కెమేరాతో తీసిన పెళ్ళిఫోటోలు అట్టే పవిత్రమైనవికావని, స్టూడియోకెళ్ళి ఫోటో తీయించుకోవటం ఉత్తమోత్తమమని మా వాళ్ళు చాలామంది అభిప్రాయ పడుతూ వుంటారు. పెళ్ళి ఫోటో తీయించుకోవటానికి వెళ్లేటప్పుడు పొగరుమోతు జటకాలో ఎక్కి వెళ్ళకండి. గుర్రం మంచి దవునాకాదా, సైడు కాలవల్లోకి, పక్క మైదానాల్లోకి యీడ్చేరకం అవునా కాదా కొంచెం చూసుకోవాలి. ఒకమారు పెళ్ళి ఫోటోకి వెళ్తున్న జట్కా తిరగబడింది. అందులో నేనూ వున్నాను పెళ్లి కూతురికి చెలికత్తెలాగ, పెళ్లికూతురిని జట్కావాడూ, పెళ్లికూతురి తల్లిని పెళ్లికొడుకూ రక్షించారు బండిలోంచి లాగి. పెళ్లికొడుక్కి మూతి కొంచెం చిట్లింది. పెళ్లికూతురు కెమేరా కేసి మెడ తిప్పలేక పోయింది. నేను కొంచెం టచ్ చేస్తాన్లెండి అన్నాడు ఫోటోగ్రాఫరు. ఈ సంగతితెలిసి మా చిన్నమావయ్యగారు అగ్రహోదగ్రుడై జట్కావాడిని తన్నారు. ఆ నంబరు నోట్ చేసుకుని లైసెన్సు బిళ్ళ లాక్కోనందుకు పెళ్ళికొడుకుమీద కూడా చిరాకుపడ్డారు. వాళ్ల వెనకాల ఎగురుకుంటూ వెళ్లినందుకు కాలో చెయ్యో విరగలేదుకదా అని మా అమ్మ నా జాయింట్లవీ సరిగ్గా వున్నాయో లేదో పరీక్షచేసి కనకదుర్గమ్మ తల్లికి శుక్రవారం కొబ్బరికాయ కొట్టి రవికల గుడ్డా పసుపు కుంకుమా యిచ్చి వచ్చింది. ఒకసారి పెళ్ళిఫోటోకి వెళ్లాం. పెళ్ళికొడుక్కి సూటు వేసుకోవాలనుంది. ఆమాట తను చెప్పలేక పోతున్నాడు. ఎందుకంటే వాళ్ల నాన్నగారు కోపిష్ఠి. మధుపర్కాలు విప్పటానికి వీల్లేదని పేచీ పెడతాడు. ఆ అబ్బాయిని నవ్వమంటాడు ఫోటోగ్రాఫరు. అమ్మా నువ్వంతగా నవ్వకూడదు అంటున్నా పెళ్ళికూతురే నవ్వుతున్నది గాని పెళ్ళికొడుక్కు నవ్వు రావటంలేదు. అన్నయ్య సూటు వేసుకుంటానంటున్నాడు ఫోటోలో అంటూ కీచుమంటూ అరిచింది పెళ్ళికొడుకు చెల్లెలు. టట్ వీల్లేదు అని పెళ్ళికొడుకు తండ్రి శిఖండిలా అడ్డుతగిలాడు. అప్పుడు మధ్యవర్తి పరిష్కారం జరిగింది. సూటు చేత్తో పట్టుకుని పెళ్ళి కొడుకు ఫోటోలో దిగాడు. తరువాత దాన్ని ఒళ్ళో కూర్చోపెట్టుకుని ఫోటో అఘోరించమను మేం వద్దన్నామా అని పెళ్లికొడుకు తండ్రి పందిట్లో చిందులు తొక్కాడు. పెళ్లిఫోటోల గొడవల్ని గురించి రాస్తే డిప్పరీ అంత పెద్ద గ్రంథం రాయవచ్చు, అదల్లావుణ్ణీండి.

పూవులు ముడిపించినప్పుడు, గాజులు వేయించినపుడు ఫోటోలు యథావిధిగా తీయిస్తారు. పూలజడ ఫోటోలని నిలువుటద్దం ముందు నిలబడి తీయించుకునే ఫోటోలు అవి అన్ని ఒకే స్టయిలులో వుంటాయి. శాల్తీలే మారుతుంటాయి. నెక్లెస్ చేయించు కున్నప్పుడు, పట్టుచీర కొత్తది కట్టుకున్నపుడు ఫోటోలు తీయించే ఆచారం కూడా వుంది.

మా అమ్మమ్మకు ఫోటోలు తీయించటమంటే చాలా కోపం, ఫోటోలు తీస్తే పిల్లలు జ్వరంవచ్చి చిక్కి పోతారంటుంది, ఆయుక్షీణం అని ఆవిడ ఫోటోలు తీయనీదు. ధర్మామీటరింట్లో వుంటే జ్వరాలు వస్తాయని ధర్మామీటరు పగలగొట్టింది. ఫ్లాస్కో అన్నా ఆవిడకు అనుమానమే. పురిటాలుకు ఫ్లాస్కోలో నీళ్ళు, కాఫీ, పాలు, వుంచితే మంచిది కాదని దాన్ని కూడా విసిరి అవతల పారేసింది. మా తాతయ్యకు జబ్బులో కొడుకులు కొబ్బరి చెట్టుకింద కుర్చీలో కూర్చోపెట్టి

ఫోటో తీయించారు. ఆ ఫోటో తీశాక మా తాతయ్య ఎక్కువరోజులు బతకలేదుట, ఆవిడకు అదంటే వొళ్లుమంట.

ఇంట్లో ఫోటో గ్రాఫరుంటే ఇంటికి దోషం అని చెప్పాను కదా – ఫిలిం ఖర్చేకాని బొమ్మదక్కే ఉపాయంలేదు. మా ఇంట్లో చాలా పిచ్చి ఫోటోలున్నాయి. అవన్నీ మావారు చేత్తో తీసినవే. పండగొస్తుంది. అప్పుడు కెమేరా పైకి తీస్తారు. మేం వెళ్ళి బట్టలు కట్టుకుని వచ్చి నిలబడతాము క్లిక్కుమనిపిస్తారు. ఫిలిం కడిగివచ్చేదాకా ఆశగా ఎదురుచూస్తాం. ఆ బొమ్మలు చూశాక ఏడుపాగదు, బావులేదంటే తీసిన వారికి కోపం. ఆ బొమ్మలు సరిగా వున్నాయని సరిపెట్టుకుందామంటే ఆ ఫోటోలో వున్నంత వికారంగా వున్నామా అని మనసులో దిగులు. ఎగదీస్తే గో హత్య దిగదీస్తే ఫోటోగ్రాఫర్ హత్య. ఎందుకొచ్చిన గొడవ? స్టూడియోకి పోదాం పదండి అంటే మావారు వినరు. ఆయనకు కెమేరా వైరాగ్యం వస్తే అప్పుడు కాని మాకు మోక్షం లేదు. ఫిలిం పోకడేలేని ఫోటో బ్రతికేది కనపడదు.

# సామాన్య గృహ్యాసూత్రాలు

ఏడ్చేవాళ్లని చూసి నవ్వుతాం. నవ్వేవాళ్ళని చూసి ఏడుస్తాం. ఏడుపు లేకుండా చేయటం అసాధ్యం. ఎందుకంటే ఒక పిల్లాడ్ని వూరుకోబెట్టేసరికి మరో పిల్లో పిల్లాడో ఏడుపుకి లంకించుకున్నట్లు లోకంలో దుఃఖం ఎక్కడో ఒకచోట ఎవరికో ఒకరికి కలుగుతూనే వుంటుంది కలక్కమానదు. ఒకచోట ఆగితే అది మరొకచోట పుడుతుంది. అది దాని స్వభావం. ఏడుపులాటిదే నవ్వు. ఎవరో ఒకరు నవ్వుతారు. నవ్విస్తారు. నవ్వుతూ వుంటారు ఏడవలేక. కాఫీ కషాయం పాలూ పంచదారతో కలిసి ఒక మిశ్రమ పానీయం తయారయినట్లు జీవితం సుఖ దుఃఖాల మిశ్రమ కషాయం కావాలి. పాలు తాగితే మంచిదే. అందరికీ పాలు దొరకవు కదా! అలాగే డికాక్షన్ మాత్రమే సేవించి సరిపుచ్చుకోవలసినట్లు వుంటాయి కొందరి జీవితాలు. ఈ సుఖ దుఃఖాలు కలగకపోతే మనం యీ లోకంలో జీవిస్తున్నట్లు దాఖలా లేమీ వుండవు.

ప్రేయసితో సంతోషంగా గడపాలనుకునే వాడు పెళ్ళాల్ని ఏడిపించక తప్పదు. త్రాగితే తప్పేముంది అనుకునేవారు త్రాగని వారికి న్యూసెన్స్ కలుగచేస్తారు. విమానంమీద వెళ్ళే వారి ఖర్చు భూమ్మీద వుండేవారు భరించవలసి వస్తుంది. ఒకరి సుఖం ఒకరి సంతోషం మరొకరికి దుఃఖం లేకుండా ఎప్పుడైనా వుందా? అంచేత నవ్వటానికి ధైర్యం కావాలి. నవ్వించే వారు చాలా కరేజియస్ పీపులయి వుంటారు. మూతి ముడుచుకు కూర్చునే వారిని నవ్వించటానికి ప్రయత్నించండి. ఎన్ని డాలర్లు ఖర్చవుతుందో మీకే తెలిసి వస్తుంది. వెచ్చగా